విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 30 మార్చి 2025 పేజీలు : 6 వేల : 2.00


## మోదీ చొరవతో విదేశీ జైళ్లలో ఉన్న భారతీయులకు విడుదల



భారత ప్రభుత్వం దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడంతో పాటు, అరబ్ దేశాలతో సహకారం ద్వారా చిన్న చిన్న నేరాలకు శిక్ష అనుభవిస్తున్నవారి విడుదలకు కృషి చేసింది. ముఖ్యంగా మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంది. భారతీయులు అనేక కారణాల వల్ల విదేశీ జైళ్లలో చిక్కుకుంటున్నారు. ముఖ్యంగా– వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశం విడిచిపెట్టకపోవడం. విదేశీ చట్టాలను అర్థం చేసుకోకపోవడం వల్ల చేసే తప్పులు, అక్రమ వలసలు, మానవ అక్రమ రవాణా బాధితులు కావడం, అనుమతి లేకుండా వేట చేయడం, ముఖ్యంగా సముద్ర మార్గంలో సరిహద్దులు దాటి వెళ్ళడం. ఒకసారి విదేశీ జైలుకి చేరాక, అక్కడి భాష, న్యాయవ్యవస్థ అవగాహన లేకపోవడం, న్యాయ సహాయం అందించడానికి ఎవ్వరూ లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. భారత ప్రభుత్వం ఇలాంటి వారిని రక్షించేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. దౌత్య సంబంధాల బలోపేతం ద్వారా ఖైదీల విడుదల 2014 నుంచి భారత ప్రభుత్వం విదేశీ ఖైదీల సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని, అనేక ఒప్పందాలు చేసుకుంది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, గత పదేళ్లలో దాదాపు 10,000 మంది భారతీయులు విడుదలయ్యారు. అరబ్ దేశాల్లో పరిస్థితి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూాజు%), సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాల్లో భారతీయుల సంఖ్య ఎక్కువ. ఈ దేశాల్లో చట్టాలు కఠినంగా ఉండటంతో చిన్న తప్పులకు కూడా తీవ్రమైన శిక్షలు అమలు చేస్తారు. అయితే, భారత ప్రభుత్వం అక్కడి ప్రభుత్వాలతో చర్చలు జరిపి, రంజాన్, జాతీయ వేడుకల సమయంలో భారతీయ ఖైదీలకు క్షమాభిక్ష ఇప్పిస్తోంది. 2022–2025 మధ్య– 2022లో %ఖూాజు% 639 మంది భారతీయ ఖైదీలను విడుదల చేసింది. 2023లో ఈ సంఖ్య 700కు చేరింది. 2024లో 944 మంది ఖైదీలు విడుదలయ్యారు. 2025లో 500 మంది భారతీయులు విడుదలయ్యారు. సౌదీ అరేబియా– 2019లో 850 మంది భారతీయులను విడుదల చేయించింది. ఖతార్– మరణశిక్ష విధించిన 8 మంది భారతీయ నావికాదళ సిబ్బందిని మోదీ ప్రభుత్వం చర్చల ద్వారా విడుదల చేయించింది. ఇరాన్– 2023లో 43 మంది, 2024లో 77 మంది భారతీయులు విడుదలయ్యారు. బహ్రెయిన్– 2019లో 250 మంది ఖైదీలను విడుదల చేసింది. కువైట్–22 మంది భారతీయులను విడుదల చేయడంతో పాటు, 97 మంది శిక్షలను సవరించింది. శ్రీలంక, పాకిస్తాన్ జలాల్లోకి చొరబడిన భారతీయ మత్స్యకారులు తరచూ అరెస్టు అవుతున్నారు. 2014 నుండి 2,639 మంది మత్స్యకారులను పాకిస్తాన్ విడుదల చేసింది. 3,697 మంది భారతీయ మత్స్యకారులను శ్రీలంక విడుదల చేసింది. భారతీయులు విదేశీ జైళ్లలో చిక్కుకోవడం అనివార్యమైన సమస్య అయినప్పటికీ, మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యం వల్ల వేల మంది భారతీయులు విముక్తి పొందుతున్నారు. ప్రెసిడెన్షియల్ పర్డన్ ద్వారా ఖైదీలను విడుదల చేయించేందుకు ప్రధాని మోదీ ప్రత్యక్షంగా చర్చలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో మరింత వ్యూహాత్మకంగా ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు



**జమ్మికుంట, మార్చి 29( మన వార్త ప్రతినిధి):** కొత్తపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు ఉగాది,రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా మానవులందరు కలిసిమెలిసి సోదర భావంతో జీవించినప్పుడే శాంతియుత సమాజము రూపొందుతుందని ఈ లక్షణాలను విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జెరినా అంజూమ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం ఉగాది, రంజాన్ కలిసి రావడం హిందూ ముస్లింల ఐక్యతకు సూచిక అని శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపుతు ఉపాధ్యాయులు విద్యార్థులకు సందేశమిచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలను, మామిడి తోరణాలతో అలంకరించగా ఉపాధ్యాయులు పిండివంటలైన బక్ష్యాలు, ఉగాది పచ్చడి,సేమియాలు తయారు చేశారు. ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి, ఇది తీపి, పులుపు, కారం,ఉప్పు, చేదు, వగరు అనే ఆరు రుచులతో తయారు చేస్తారని. షడ్రుచుల సమ్మేళనమే జీవితమని,బెల్లం– తీపి– ఆనందానికి ప్రతీకని, ఉప్పు– జీవితంలో ఉత్సాహన్ని నింపుతుందని, అది రుచికి సంకేతమని. వేప పువ్వు– చేదు– బాధకలిగించే అనుభవాలని,చింతపండు– పులుపు– నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులని,పచ్చి మామిడి ముక్కలు– వగరు – కొత్త సవాళ్లని,కారం– సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులని తెలుగు ఉపాధ్యాయులు మద్రి అవినాష్ వివరించగ రంజాన్ ప్రత్యేకతను రమేష్ వివరించారు. ఈ కార్యాక్రమములో ఉపాధ్యాయులు రాజేందర్, ఐలయ్య,స్వామి, సంతోష్, స్రవంతి,రేణుక, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. నమూనా పంచాంగ శ్రవణాన్ని విని విద్యార్థునీ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికి
## పట్టు వస్త్రాలను సమర్పించిన సీఎం



కొడంగల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి చేరుకున్న సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ పేట్ కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలయానికి చేరుకోగా ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో బాజా భజంత్రీలతో స్వాగతం పలికారు. 45 వ వార్షిక బ్రాహ్మోత్సవం సందర్భంగా స్వామి వారికి శేష వస్త్రాలు సమర్పించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి వేద ఆశీర్వచనము స్వీకరించారు. ఆలయ అర్చకులు తిరుమల తిరుపతి స్వామి వారి శేష వస్త్రాలు ముఖ్య మంత్రికి బహుకరించారు. బ్రమోత్సవాలలో నాలుగో రోజు యాగశాలలో ఉత్సవ మూర్తులను దర్శించుకున్నారు. బ్రాహ్మణులచే ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, టెంపుల్ ఈఓ రాజేందర్ రెడ్డి, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు..

# వీధుల్లో శిథిలాల కుప్పలు
## షాక్ లో మయన్మార్, థాయిలాండ్ ప్రజలు




బ్యాంకాక్, మయన్మార్ లో భారీ భూకంపాలు విధ్వంసం సృష్టించాయి. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో భారీ భవనాలు కుప్పకూలాయి. భయాందోళనతో జనం కేకలు వేస్తూ ఇళ్లు, ఆఫీస్ ల నుంచి బయటకి పరుగులు తీశారు. కాగా, రిక్టర్ స్కేల్ పై భూకంప తీవ్రత 7.7 నమోదయ్యింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించగా.. కళ్ల ఎదురె జరిగిన ఈ విపత్తును చూసిన ప్రజలు ఇంకా షాక్ లోనే ఉన్నారు.

## వర్క్ప్రెషర్ తట్టుకోలేక..దుర్గం చెరువులో దూకిన ఐటీ ఉద్యోగిని




వర్క్ ప్రెషర్ తట్టుకోలేక ఓ ఐటీ ఉద్యోగిని దుర్గం చెరువులో దూకింది. మాదాపూర్ పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని ఎస్ఆర్ నగర్ కు చెందిన జి.రోజా ఐటీ కారిడార్ లోని ఓ సాఫ్ట్ వేర్ కంపనీలో పని చేస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం ఆఫీస్నుంచి నేరుగా కేబుల్ బ్రిడ్జి మీదకు చేరుకొని, దుర్గం చెరువులో దూకింది. పోలీస్పెట్రోలింగ్ సిబ్బందితోపాటు చెరువులో బోట్లో గస్తీ నిర్వహిస్తున్న రెస్క్యూ టీం ఆమెను కాపాడారు. బోటింగ్ సూపర్వైజర్ మనోహర్, డ్రైవర్ విష్ణు రోజాను ఒడ్డుకు చేర్చారు. పోలీసులు విచారణలో.. తాను వర్క్ప్రెషర్కారణంగా తీవ్ర మనోవేదనకు గురయ్యానని, అందుకే ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలిపింది. అనంతరం ఆమెను ఓ ప్రైవేట్ఆసుపత్రికి తరలించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రాజీవ్ యువ వికాసం ఆన్లైన్ దరఖాస్తు
## మున్సిపల్ కార్యాలయంలో అందించాలి



**–కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, మార్చి 29( మన వార్త ప్రతినిధి):** రాజీవ్ యువ వికాసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న అనంతరం మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కోసం పలు యూనిట్లలో సబ్సిడీ ద్వారా లోన్ పొంది ఉపాధి రంగంలో రానించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం అనే పథకం అమలుచేయడానికి దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టిందని కమిషనర్ తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారు ఆన్లైన్లో అప్లై చేసుకున్న అనంతరం మున్సిపల్ ఆ ప్రతులను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.




# దారిదోపిడి దొంగల అరెస్ట్



**చిన్న శంకరంపేట,మార్చి 29(మన వార్త)**
కళ్ళల్లో కారం చల్లి బంగారు ఆభరణాలు ఎత్తుకుపోయిన సంఘటన ఈనెల 11వ తేదీన చిన్న శంకరంపేట మండలం సంగాయపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. దొంగలను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా సంఘటన జరిగిన 20 రోజుల్లోనే ఇట్టి కేసును చేదించిన పోలీసులను డిఎస్పి వెంకటరెడ్డి అభినందించారు. చిన్న శంకరంపేట మండలం సంగాయపల్లి గ్రామంలో ఈనెల 11వ తేదీన మల్లన్న గుడి వద్ద పండుగను పురస్కరించుకొని శివంపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓగ్గు కలమ్మ లక్ష్మయ్య భార్యాభర్తలు ఇద్దరు కలిసి తన మనవరాలు ఇంటికి సంగాయపల్లి వస్తుండగా ఎస్ కొండాపూర్ గ్రామానికి చెందిన మాడబోయిన బాబు మారబోయిన గురుచరణలు బైకుపై గుడికి వెళుతున్నామంటూ గుడి వద్ద మిమ్మల్ని దించుతామని కలమ్మ ను నమ్మించి ఒకరు బండిపై నుండి దిగి కలమ్మ ను ఎక్కించుకొని గుడి వద్దకు వెళుతూ మార్గమధ్యంలోనే పథకం ప్రకారం తెచ్చుకున్న కారంపొడిని కలమ్మ కళ్ళల్లో చల్లి అరిస్తే చంపేస్తానని బెదిరించి ఆమె మెడలో ఉన్న బంగారు గుండ్లు, చెవి కమ్మలు, ముక్కుపుడకను, దొంగలించుకొని ఇద్దరు పరారయ్యారు లబోదిబోమంటూ కలమ్మ సంగయ్య పల్లి గ్రామస్తులతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎస్ఐ నారాయణ గౌడ్ తన సిబ్బందితో విచారణ చేపట్టారు ఈ విషయంపై చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన డిఎస్పి వెంకటరెడ్డి మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు మాడబోయిన బాబు, మాడబోయిన గురు చరన్, లను పట్టుకొని వారి వద్ద నుండి సుమారు 30 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు డిఎస్పి వెంకటరెడ్డి తెలిపారు, ఎవరైనా పరిచయం లేని వ్యక్తులకు వాహనాలపై లిఫ్ట్ ఇవ్వకూడదని, అదేవిధంగా పరిచయం లేని వ్యక్తులతో లిఫ్ట్ కూడా అడగకూడదని నూతనంగా వ్యక్తులు గ్రామంలో అక్కడక్కడ జరుగుతే తమ దృష్టికి తేవాలని ఆయన తెలిపారు, 20 రోజుల్లోనే కేస్ చేదించిన రామాయణపేట సీఐ వెంకటరాజా గౌడ్, చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్, సిబ్బంది రాజశేఖర్, భాస్కర్, సాజిద్ అలీ, లక్ష్మణ్, రాజు తోపాటు మెదక్ ఐటీ సెల్ సిబ్బందిని తూప్రాన్ ఎస్పి వెంకటరెడ్డి అభినందించారు అదేవిధంగా సిబ్బందికి నగదు రివార్డ్ను అందజేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన ఎస్సై



**ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**
**ఇల్లంతకుంట మార్చి 29 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న మూల మలుపుల వద్ద రహదారుల్లో ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.వివరాల్లోకి వెళితే ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగపూర్,దాచారం గ్రామాల్లో ఉన్న మూల మలుపుల వద్ద ఉన్న బావి లకు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఆదేశానుసారం హెడ్ కానిస్టేబుల్ బుట్టి రాజేందర్ శనివారం రోజున రహదారిలో ఉన్న బావిల చుట్టూ పెన్సింగ్ ఏర్పాట్లు చెసి ప్రమాదాలు జరగకుండా చేయడంతో దాంతో మండల ప్రజలు మరియు వాహన దారులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసు శాఖకు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ కి ధన్యవాదములు తెలిపారు.

# వాణి నీకేతన్ హైస్కూల్లో ముందస్తు ఉగాది రంజాన్ వేడుకలు



**ఇల్లంతకుంట మార్చి 29 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్లో ముందస్తు ఉగాది,రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో శనివారం షెడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ముందస్తు రంజాన్ సందర్భంగా విద్యార్థుల ప్రత్యేక ప్రార్థనలు,ఇఫ్తార్ విందు కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పండుగలు మనుషుల ఆలోచన విధానంలో మార్పులు తీసుకువస్తాయన్నారు. పండుగల గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేయాలనే లక్ష్యంతో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి,ఉపాధ్యాయులు శ్రీనివాస్,రాజు,సంతోష్,రమేష్,తిరుపతి,సుమంగళి,శోభ,మహాలక్ష్మి,రేఖ,లావణ్య,సునంద,కళ్యాణి,ఉష,రేణుక,జలజ,మౌనిక,స్వాతి,షమీమా,పద్మ,శాంత లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపాక గ్రామంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవ



**ఇల్లంతకుంట మార్చి 29 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో శనివారం రోజున పౌర హక్కుల దినోత్సవం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా కార్యదర్శి ఆధ్వర్యంలో అందరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రజలు వారి వారి సమస్యలు తెలుపలని అధికారులు ప్రజలను కోరగా ప్రజలు ఇప్పటివరకు ఎలాంటి సమస్యలు లేవని చిన్న చిన్న సమస్యలు ఉన్న గ్రామంలోనే పరిష్కారించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూశాఖ కె రమేష్ జూనియర్ అసిస్టెంట్. పోలీసు శాఖ నుంచి బుట్టి రాజేందర్ హెడ్ కానిస్టేబుల్ తో పాటు ఇతర అధికారులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ



**గజ్వేల్ మార్చు 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద శనివారం వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకుడు ఉప్పల కృష్ణమూర్తి సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని అని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగాఉప్పల కృష్ణమూర్తి తల్లిదండ్రులు కీర్తిశేషులు ఉప్పల రామచంద్రయ్య వజ్రమ్మ జ్ఞాపకార్థం పులిహోర పంపిణీ చేయడం జరిగిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి,భద్రయ్య,ఎర్రం శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, కైలాస ప్రభాకర్, సిద్ది రామచంద్రం,ఉప్పల రమేష్,గంగిశెట్టి వెంకటేశం,ఉమేష్, కైలాస ప్రశాంత్,తేరాల రాజు,సిరిపురం సత్యనారాయణ, కాశీనాథ్,ఉప్పల చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



**గజ్వేల్ మార్చు 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద శనివారం అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు దోమకొండ సురేందర్, సతీష్, కుటుంబ సభ్యుల సౌజన్యంతో దాదాపు 300 మందికి అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించి పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీ శ్రీనివాస హాస్పిటల్ డాక్టర్ మంజుల, శ్రీధర్ హాజరయ్యారు అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అందరికీ ముందుగా ఉగాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అన్నదానం మహాదానమని అమావాస్య నాడు అన్నదానం చేస్తే పితృదేవతలకు శాంతి కలుగుతుందని అమావాస్య రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గజ్వేల్ లో ప్రారంభించిన అమావాస్య అన్నదానం కార్యక్రమాన్ని చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అమావాస్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దాదాపు 5 సంవత్సరాలుగా ప్రతి అమావాస్య రోజున దాతల సహకారంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ అందరికీ ముందుగా ఉగాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ రోజు కీర్తిశేషులు దోమకొండ రమణయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు,కుటుంబ సభ్యుల సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లిగజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలందరికీ శ్రీ విశ్వా వసునామ శుభాకాంక్షలు



**గజ్వేల్ మార్చ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జంగం రమేష్ గౌడ్ మాట్లాడుతూ మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు.

# ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు



**టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి**
**గజ్వేల్ మార్చు 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి నాని యాదగిరి గజ్వేల్లో మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు.

# శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవ సేవ..



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా శనివారం రోజు ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారుఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహొూత్సవాన్ని తిలకించి దివ్య అనుభూతిని పొందుతారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భారత దేశంలో స్వర్ణగిరి క్షేత్రంలో తప్ప మరెక్కడా లేని జల నారాయణ స్వామి వారికి శనివారం సందర్భంగా నక్షత్ర హారతిని భక్తుల గోవింద నామ స్మరణల మధ్య ఆలయ అర్చకులు సమర్పించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు



**–మాజీ ఎంపిటిసి తాళ్ల ఆంజనేయులు గౌడ్...**

**గజ్వేల్ మార్చు 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ తాళ్ల ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు.

# సిగ్నల్స్ ఉన్న పట్టించుకోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు వ్యవస్థ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 29 (మన వార్తప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టౌన్ లో సిగ్నల్స్ రన్నింగ్ లో ఉన్న పట్టించుకోని పోలీసు వ్యవస్థ ట్రాఫిక్ లో నిలిచిపోయిన వాహనా దారులు అలాగే అత్యవసర వ్యవస్థలో పనిచేస్తున్న అంబులెన్స్ కూడా దారి ఇవని వాహనదారులు.ఈ సమయంలో చంటి ప్రసాద్ అనే వ్యక్తి మానవత్వం చాటుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి అంబులెన్స్ కు పోస్ట్ ఆఫీస్ సర్కిల్ లోదారిచూపించి ట్రాఫిక్ ను క్లియర్ చేశాడు ఈ సమ ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు తమ కెమెరాలతో క్లిక్కుమనిపించారు

# రిటైర్మెంట్ ఉద్యోగుల సేవలను గుర్తించాలి..



**–యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి.ఎచ్ మురళీ కృష్ణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఆర్టీసీలో సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించి రిటైర్మెంట్ అవుతున్న ఉద్యోగులను గౌరవించుకోవడం మన భాద్యత అని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి.ఎచ్. మురళీ కృష్ణ అన్నారు. శనివారం రోజు యాదగిరిగుట్ట డిపోలో రిటైర్మెంట్ అవుతున్న డ్రైవర్లు టి. మల్లయ్య , ఎస్. బాల్ రెడ్డి , కండక్టర్లు డి. రామస్వామి , ఎం. ముత్యాలు దంపతులను శాలువాలతో , మెమెంటో లతో డిపో మేనేజర్ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది , కండక్టర్లు , డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి




**–కళాశాల ప్రిన్సిపాల్ బీ రమేష్...**

**జమ్మికుంట, మార్చి 29( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలరోజుల పాటు విద్యార్థులకు అందించే ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రమేష్ తెలిపారు. కళాశాలలో శనివారం ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు తేది ఏప్రిల్ 7 నుంచి తరగతులను ప్రారంబిస్తామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు రెండు పాస్ ఫోటోలు, ఇంటర్ హాల్ టిక్కెట్ జిరాక్స్ కాఫీలను ధరఖాస్తు కాపీకి జతచేసి కళాశాలలోని కార్యాలయంలో సమర్పించాలన్నారు.విద్యార్థులకు వంటి తదితర అంశాలపై భోదన చేయడం జరుగు తుందని తెలిపారు. మిగతా వివరాలకు కంప్యూటర్ విభాగం ఇంచార్జి వి.కిరణ్ కుమార్ 8985658097, డా. రవిప్రకాష్ రావు 9110574314, ఎస్.రమేష్ 9390223707 లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ – ప్రిన్సిపాల్ ఓదెలు కుమార్ ,రాజేంద్రం, గణేష్, రవి,సుష్మా, రవిందర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



**–జిల్లా కలెక్టర్ హనుమంత రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది విశ్వవసు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని , శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్బంగా..జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని ,ప్రజలందరూ..తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందం గా జరుపుకోవాలని...జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకాంక్షించారు.

# ప్రజలందరికీ శ్రీ విశ్వా వసునామ సంవత్సర శుభాకాంక్షలు



**–శ్రీ కొండపోచమ్మ దేవాలయ మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ...**

**గజ్వేల్ మార్చి 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ కొండపోచమ్మ దేవాలయ మాజీ డైరెక్టర్, గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు అయిత సత్యనారాయణ గజ్వేల్లో మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు. అలాగే శ్రీ కొండా పోచమ్మ అమ్మవారి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి కరుణ కటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఉగాది పర్వదిన సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు పంచాంగ శ్రవణం ఉన్నది కాబట్టి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్యలు, దాతలు కుటుంబ సమేతంగా శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి మాత గుడి నిర్మాణ ప్రాంగణంలో జరుగుతుంది కాబట్టి అందరూ హాజరుకావాలని అన్నారు.

# ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు..



**–ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరాది విశ్వవసు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు తోలుత ఉగాది పండుగతోనే మొదలవుతాయని , శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్బంగా.. రాష్ట్ర , జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని ,ప్రజలందరూ.. వారి వారి కుటుంబ సభ్యులతో పండుగను ఆనందం గా జరుపుకోవాలని.. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆకాంక్షించారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**వేములవాడ మార్చి 29 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. ఈ సందర్భంగా పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.

# పాములపర్తి లో అమావాస్య అన్నదాన కార్యక్రమం



**గజ్వేల్ మార్చు 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శనివారం కీర్తిశేషులు బేతి రాంరెడ్డి జ్ఞాపకార్ధం వారి కుమారులు బేతి మధుసూదన్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పితృదేవతల పేరు మీద అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమానికి విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మురికి శ్యాంసుందర్ రావు,అర్థం లక్ష్మణ్,బేతి వెంకట్ రెడ్డి,బేతి కిష్టారెడ్డి,మల్లారెడ్డి,బేతి నరసింహారెడ్డి,ఉప్పరి నర్సింగరావు,ఎడెల్లి మల్లేశం,కుమ్మరి కరుణాకర్,అహ్మద్,సంపత్ రెడ్డి,సోమ వెంకటేశ్,నాగ శేఖర్,స్వామి రెడ్డి,కాళిదాస్,మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు..




**–భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరాది విశ్వవసు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చే తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఈరోజు నుండే ప్రారంభమవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ నూతన సంవత్సరంలో రాశి ఫలాలు , గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహ శాంతులు లాంటి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచాంగ శ్రవణాన్ని బ్రాహ్మణులు చదివి వినిపిస్తారు. తెలుగువారి పండుగ ఈ ఉగాదితో మొదలవుతుందని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్బంగా.. ఈ ఉగాది మీకు నవ్వు ఆనందం సంతృప్తితో నిండిన జీవితాన్ని అందించాలని , ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని , ప్రజలందరూ.. తమ తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని..భువనగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

# ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు



**–గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్కరాములు గౌడ్...**

**గజ్వేల్ మార్చు 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాముడు గౌడ్ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు.

## ఎండాకాలం నీటి సమస్య ఉండకుండా చూసుకోవాలి



**–హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**

**హుజూరాబాద్, మార్చి 29( మన వార్త ప్రతినిధి):**
రోజు రోజుకు ఎండలు తీవ్ర%శీ% అవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 60 వార్డులకు, 107 గ్రామాలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలు కు ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని ఒకవైపు కాళేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టు కట్టి మరోవైపు మిషన్ కాకతీయతో తెలంగాణ రైతులకు నీళ్లు అందించిన ఘనత కెసిఆర్ దేనని, అలాగే తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో నిర్మించాలని మిషన్ భగీరథతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడని అన్నారు.తెలంగాణ మొత్తాన్ని సస్యశ్యామలం చేసి రైతును రాజు చేసిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డీలు బాలరాజు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఈ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఉగాది వేడుకలు జరుపుకోవాలనీ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ శనివారం రోజు భువనగిరి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడాతూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఉట్కూరి అశోక్ గౌడ్ ఆకాంక్షించారు. తీపి , పులుపు , ఉప్పు , కారం , చేదు , వగరు , కలయికే ఉగాది పచ్చడి ప్రత్యేకత అన్నారు. మానవ జీవితంలో కూడా కష్టం , సుఖం , ఆనంద , మనశ్శాంతి ఇవన్నీటిని కూడా జీవితంలో ఎదుర్కోవాలని అశోక్ గౌడ్ ఆకాంక్షించారు. చైత్రమాసంలో నిర్వహించే ఉగాది ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. మూగబోయిన కోకిల గొంతు సవరించుకొని కిలకిల రాగాలు చేసే ఈ ఉగాది ప్రకృతి రమణీయతకు చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మోడు వారిన చెట్లు చిగురించి పచ్చ దనాన్ని పరిచే ఈ ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త మలుపు తిరగాలని పేర్కొన్నారు. అలాగే దేశ వ్యాప్తంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు ఆరంభం ఉగాది పర్వదినం కావడమే గొప్ప విషయమన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతోను ఆయురారోగ్యాలతోను భగవంతుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఉగాది పండగ వేడుకలను అత్యంత సంతోష కరమైన వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ఆకాంక్షించారు.


## జర్నలిస్టుల చిరకాల వాంఛ నెరవేరుస్తా...



**–రిపోర్టర్ల ఐక్యత చూస్తుంటే నా జర్నలిస్టు రోజులు గుర్తుకు వస్తున్నాయి...**
**–దీక్ష శిబిరాన్ని సందర్శించి , దీక్షను విరమిపజేసిన ఎంఎల్ఏ కూనంనేని...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 29(మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా వుంటానని, వారి చిరకాల వాంఛ ఇంటి స్థలం ఇప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంభశివరావు అన్నారు. శనివారం గంగా బిసన్ బస్తీలో గత పది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యమాలకు తాను వ్యతిరేకం కాదు అని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేసారు. జర్నలిస్టు చేస్తున్న దీక్ష ఐక్యతను తీసుకు వచ్చిందని , ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇవ్వాలని అనుకున్న 10ఎకరాల 18గుంటల భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేయించి బోర్డు పెట్టించే పని చేపడతానని, ఆ తర్వాత భూమి జర్నలిస్టు లకు ఎలా పంపిణి చేయాలనే అంశం పై కలెక్టర్ , యూనియన్ లకు అతీతంగా కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అనంతరం జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ మీలోని ఐక్యత , ఇలా అందరూ ఒకదగ్గర చేరడం చూస్తుంటే తనకు నా జర్నలిస్టు గా పని చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పి గత స్మృతులను పంచుకున్నారు. ఆ రోజుల్లో ఐదారుగురు మాత్రమే వుండేవాల్లమని సమాజం , ప్రజల సమస్యల పై ఎప్పుడు చర్చించేవారమని తెలిపారు. ఇలాగే ఐక్యత కొనసాగాలని, భవిష్యత్ లో మీ అందరికీ ఇంటి స్థలం ఇచ్చి మీ కోరిక నెరవేర్చుతనని జర్నలిస్టులకు మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, సీనియర్ పాత్రికేయులు జనుమాల రమేష్, టీ వీ నాగాచారి , కల్లోజి శ్రీనివాస్, డీవీ, రవీందర్, రవి, తారక్, వీరు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు విద్యోదయ యాజమాన్యం రంజాన్ కనుక



**జమ్మికుంట, మార్చి 29( మన వార్త ప్రతినిధి ):**
పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్ష చేపట్టే ముస్లిం కుటుంబాలకు విద్యోదయ విద్యాసంస్థలు వ్యవస్థాపకులు ఏబూసి రామస్వామి స్మరకార్థం తన కుమారుడు విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్యన్ కౌశిక్ రంజాన్ తోఫా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసంలో నెలరోజులపాటు ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారని అన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు శుఖశాంతులతో ఉండాలని ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యోదయ విద్యాసంస్థల సిబ్బంది,బంధు మిత్రులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంస్కృత ఉపన్యాసక ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం



**వేములవాడ మార్చ్ 29 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి )**
ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాలలో సంస్కృత అధ్యాపకులుగా ఉద్యోగాలు పొందినటువంటి రుచిత సౌశీల్య ప్రేమ్ చాంద్ ను, వేములవాడ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆవుల మల్లారెడ్డి సంస్కృత అధ్యాపకులు డాక్టర్ చందా ప్రకాష్ సంస్కృత ఉపన్యాక ఉపన్యాసాక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను ఘనంగా సన్మానించి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహంలో ఎల్లవేళలా ఉంటాయని సంస్కృత అధ్యాపకులుగా నియమితులైనటువంటి వారు సంస్కృత భాషాభివృద్ధికి పాడుపడాలని ఎంతో మందిని సంస్కృత భాషా అభ్యసించే విధంగా ప్రేరేపించాలని సంస్కృత భాషా పునర్ వైభవాన్ని కాపాడాలని చెప్పి ఈ సందర్భంగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో, గౌని తిరుపతి గౌడ్, జక్కని గణేష్ , అల్లాడి చంద్రశేఖర్, శ్రీలత, సురేష్, రాంగోపాల్ రావు, యాదగిరి, తదితర సంస్కృత ఉపన్యాసకులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు



**–బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరిపల్లి లక్ష్మణ్ గౌడ్..**

**గజ్వేల్ మార్చ్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజగామా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరిపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు.

## గోర్ బోలి (లంబాడా) భాషను 8వ షెడ్యూల్లో చేర్చే తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలపడం పట్ల



**–లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ హర్షం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 29 (మన వార్త ప్రతినిధి )**
ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గోర్ బోలి (లంబాడా) భారత రాజ్యాంగంలోని భాషను 8వ షెడ్యూల్లో చేర్చే తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలపడం పట్ల ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి, ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్,ట్రైకార్ కార్ చైర్మన్ ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా .బెల్లయ్య నాయక్ గారికి గారికి ధన్యవాదాలు తెలియజేశారు గోర్ బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని గౌరవం తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం పట్ల గత 30 సంవత్సరాలు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ట్రైకార్ కార్ చైర్మన్ ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ సారథ్యంలో అనేక ఉద్యమాల అనంతరం శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి అందుకోసం ప్రత్యేక చొరవ తీసుకున్న డాక్టర్ బెల్లయ్య నాయక్ గారికి ఎల్ హెచ్ పి ఎస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా న్యాయవాది ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గోర్ బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేసేందుకు శాసనసభ తీర్మానం భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు.ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం. ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం, లంబాడిల భాష సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేకమైన గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలని ఎప్పటినుండో ఉన్న డిమాండ్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు కేంద్ర మంత్రులైన బండి సంజయ్, కిషన్ రెడ్డి గారు ప్రత్యేక చొరవతీసుకొని కేంద్ర ప్రభుత్వంతో గోర్ బోలినీ 8వ షెడ్యూల్లో చేర్చేటట్లు చొరవ తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు అసెంబ్లీలో ఇందుకోసంతీర్మానాలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్ ,తిరుపతి నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివ నాయక్ , సంఘీభావం తెలిపారు రవి నాయక్ ప్రవీణ్ నాయక్ భాస్కర్ నాయక్ శివ నాయక్ రాధాకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు



**–ఒకటో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దయ్యాల యాదగిరి...**

**గజ్వేల్ మార్చ్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఒకటో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దయ్యాల యాదగిరి మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## అందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు



**గజ్వేల్ మార్చ్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు సిద్దిపేట జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ గుప్తా మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు. అలాగే శ్రీ కొండా పోచమ్మ అమ్మవారి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి కరుణ కటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఉగాది పర్వదిన సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు పంచాంగ శ్రవణం ఉన్నది కాబట్టి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్యలు, దాతలు కుటుంబ సమేతంగా శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి మాత గుడి నిర్మాణ ప్రాంగణంలో జరుగుతుంది కాబట్టి అందరూ హాజరుకావాలని అన్నారు.

# మహనీయుల ఉత్సవాల జయంతిల పై సన్నాహక సమావేశం



**-మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు చర్యలు తీసుకుంటాం..**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. శనివారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ముందుగా వివిధ సంఘాల నాయకుల ద్వారా వారి తెలియజేసిన సలహాలు , సూచనలను స్వీకరించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక పండుగ వాతావరణంలో జిల్లాలో ఏప్రిల్ 5 నుండి 13 వ తేదీ వరకు పెద్ద ఎత్తున వివిధ శాఖల సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరి సహకారంతో సామరస్యంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ భవనం నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకునేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు , ఉద్యోగులు , ప్రజలు , విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ , మహాత్మ జ్యోతిభా పూలే జీవిత చరిత్రలు , ఎన్నో రాజ్యాంగాలు తెచ్చారని , ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని , అట్టడుగున బలహీన వర్గాల పేద ప్రజలకు వారి స్ఫూర్తిని తెలియజేయాలని , పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువు , భోజనం సదుపాయాలు ఇవ్వడమే లక్ష్యంగా తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , భువనగిరి మున్సిపల్ కమిషనర్ రాజలింగం , ఎస్సీడీడబ్ల్యుఓ వసంత కుమారి , పంచాయతీ రాజ్ ఈ ఈ వెంకటేశ్వర్లు , ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాం సుందర్ రెడ్డి , వివిధ సంఘాల నాయకులు , ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు




**-ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఏలిశల లింగం...**

**గజ్వేల్ మార్చు 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఈశ్వర సాయి నర్సింగ్ హోమ్ అధినేత ఆర్యవైశ్య నాయకులు, ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఎలిశల లింగం మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంగళ ప్రధమైన మావిడాకులు రంగవల్లికలతో వసంత లక్ష్మిని స్వాగతిస్తూ షడ్రుచులతో సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రసాదంగా ఆస్వాదిస్తూ తిధి వార నక్షత్ర యోగం కరణాలకు ఆలంబన మన పంచాంగ శ్రవణం ఆనందిస్తూ చైత్ర శుద్ధ పాడ్యమిలో ప్రారంభమయ్యే తెలుగు నూతన సంవత్సరం మన ఉగాది అని అన్నారు. కొత్తదనని పునరుత్తేజాన్ని తనతో తీసుకొచ్చేది ఉగాది అని, కొత్త సంవత్సరానికి నాంది పలుకుతుందని ఈ సంవత్సరం అందరి జీవితాల్లో అమితమైన సంతోషాలతో వెలుగులతో నింపాలని తీపి చేదు కలిసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని ఆ జీవితాల్లో ఆనందోత్సవాలను పూయించేందుకు వస్తుంది ఉగాది పర్వదినమని తెలిపారు. కాలం పరుగులు మరో మైలురాయి ఈ కొత్త సంవత్సరమని, ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ జయాలు కలగాలని ఆశిస్తూ రాబోతున్న కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను అందించాలని రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ విశ్వవసు నామ సంవత్సర శుభాకాంక్షలు అని అన్నారు.

# యువకుడి అదృశ్యం పై పోలీసులకు పిర్యాదు



**జహీరాబాద్, మార్చి 29 (మన వార్తా):** మహమ్మద్ అబ్దుల్ హమీద్ తండ్రి మోయినోద్దిన్ (34) వృత్తి మేస్త్రి అనే యువకుడు కనిపించడంలేదని అతని సోదరుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ యం కాశీనాథ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ పట్టణం రాంనగర్ నివాసి అబ్దుల్ హమీద్ ఈ నెల 27 రాత్రి 8 గంటల సమయంలో నమాజుకు వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళి, ఇంటికి తిరిగి రాలేదు. అతని ఆచూకీ కొరకు ఎంత వెతికినా కనిపించక పోవడంతో, హమీద్ అన్న అగు మహమ్మద్ ఫరీద్ పిర్యాదు పోలీసులకు పిర్యాదు చేశాడు.

# వారసంత వేలం రూ..4 లక్షల11 వేలు



**-ఎంపీడీవో: కృష్ణ ప్రసాద్...**

**శంకరపట్నం:మార్చి 29(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం వార సంత వేలం రూ. 4 లక్షల11 వేలు పలికినట్లు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం వారసంత నిర్వహణకు వేలంపాట నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ వేలం పాటలో 12 మంది పాల్గొన్నారు. కేశవపట్నం గ్రామానికి చెందిన సముద్రాల సంపత్ రూ. 4 లక్షల 11 వేలకు వేలం పాటలో ఏడాది పాటు వార సంత నిర్వహణకు పొందినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్,కార్యదర్శి నర్సయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి-నిధులు పెంచాలి



**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్..**

**-ప్రజలను ఎంతకాలం మభ్య పెడతారు! పోతినేని సూటి ప్రశ్న...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 29 (మన వార్త ప్రతినిధి )**

సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నిదులు పెంచి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు, శనివారం నాడు మంచికంటి భవన్ లో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న సాగు భూములన్నింటికీ గోదావరి జలాలు సాదించడం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధ్ధృతం చేస్తామని తెలిపారు,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా గోదావరి నీళ్ళు ఎలా తీసుకువస్తారని ప్రశ్నించారు, గోదావరికి గండి కొట్టడం వల్ల ఉపయోగం లేదన్నారు, ఖమ్మం జిల్లా ప్రజలను భ్రమలకు గురి చేస్తున్నారని విమర్శించారు, వెంటనే ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిన నిధులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఆరు గ్యారంటీల పై సమరశంఖం పూరించనున్న సిపిఎం.ఆరు గ్యారంటీలు – నీటి మూటలేనా ప్రజలను ఎంతకాలం మభ్య పెడతారని పోతినేని సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు,సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రభుత్వ హామీల అమలుకోసం పోరాటాలు ఉధ్ధృతం చేస్తామని హెచ్చరించారు, ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా సాగునీటి ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అదిక నిదులు సాదించడం లో వైఫల్యం చెందారని విమర్శించారు,ప్రతి గ్రామానికి వెళ్ళి సిపిఎం కార్యకర్తలు సమస్యలు అధ్యయనం చేస్తారని అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ,ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలనర్సారెడ్డి,కొక్కెరపాటి పుల్లయ్య,కారం పుల్లయ్య,లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులుబి.చిరంజీవి, వీర్ల రమేష్,నిమ్మల వెంకన్న, మర్మం చంద్రయ్య,,గడ్డం స్వామి, ముదిగొండ రాంబాబు,గద్దల శ్రీనివాస్,ఎస్ ఏ నబి , భూక్యా రమేష్,కొండబోయిన వెంకటేశ్వర్లు,యాసా నరేష్, సత్రపల్లి సాంబశివరావు,మోరంపూడి శ్రీనివాసరావు,మండల కార్యదర్శులు పాయం నర్సింహారావు,మచ్చ రామారావు,ఆలేటి కిరణ్,పాకాలపాటి వెంకట్రావు, తులసీ రాం,వాంకుడోత్ కోబల్, దుబ్బ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లిలో జై బాపు జై భీమ్ జై సమ్విదాన్



**-హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని జేఎం గార్డన్ లో శనివారం రోజు జై బాపు జైభీం జై సమ్విదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , ఈ కార్యక్రమ ఇంచార్జ్ బొజ్జ సంధ్య రెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా విప్ ఇంచార్జ్ లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటిగా అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. కానీ బిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతున్నరన్నారు. తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను , తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం , మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా అధికారులతో , మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. నేడు నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని , దేశ ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెద్కర్ , గాంధీ , పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని విప్ కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు.

# టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**శంకరపట్నం:మార్చి 29(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం కేశవపట్నం, మొలంగూర్ గ్రామాలలో శనివారం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ రెండు గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అడ్ హక్ కమిటీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు వోరే ప్రభాకర్,నాయకులు , కొమురయ్య,బైరి తిరుపతి, షాబిర్, వీరమల్లు,తుమ్మ ప్రభాకర్,సాగర్,దేవయ్య, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయి..



**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,..**

**వేములవాడ మార్చి 29 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయని పేర్కొన్నారు.

# మెట్ పల్లిలో పౌర హక్కుల దినోత్సవం...




**-ఎప్రిల్ చివరి వరకు సాగునీటి విడుదల కొనసాగించాలని వినతి...**

**శంకరపట్నం:మార్చి 29(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**


శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామంలో శనివారం పౌరక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అంతడుపుల సతీష్ మాట్లాడుతూ.. ఏప్రిల్ నెల ఆఖరి వరకు ఎల్ఎండి నుండి దిగువ ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలని,ఇప్పుడు పంటలు పొట్ట దశలో ఉన్నందున ఎండిపోయే అవకాశం ఉందని అధికారులకు వివరించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బత్తుల భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బత్తుల భాస్కర్,ఏఎస్ఐ సుధాకర్,మండల వివిధ స్థాయి అధికారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు దాసారపు భద్రయ్య,కనకం శంకర్,అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి ఓదెలు,అంతడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు



**వేములవాడ మార్చి 29 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఆదివారం వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద జరిగే వేడుకలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఈద్గా వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వేసవి నేపథ్యంలో త్రాగునీరు, షామియానాలు, టెంట్లు వేసే విషయంలో రాజీ పడవద్దని, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు వచ్చే అవకాశం ఉన్న తరుణంలో వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో టెంట్లు, షామియానాలు, త్రాగునీరూ అందుబాటులో ఉండేలా చూసి వేడుకల్లో పాల్గొనే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఇదిలా ఉండగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి ఏర్పాట్లు చాలా బాగున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా శానిటేషన్ విషయంలో మున్సిపల్ అధికారుల పనితీరు చాలా బాగుందనీ కొనియాడారు. ఈ క్రమంలో ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ, బ్లాక్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమరయ్య, వస్తాది కృష్ణ, అబ్దుల్ రజాక్, బింగి మహేష్, నామాల పోశెట్టి, అన్నారం శ్రీనివాస్, పులి రాంబాబు, పుల్కం రాజు, తోట రాజు, పీర్ మహమ్మద్, వలీ, అంబాటి చందు, షాహిద్, సాబీర్, బాబున్న, ఇర్ఫాన్, ముంజ ఉమేందర్, కొక్కుల బాలు, ఎన్నారం సాగర్ తదితరులు ఉన్నారు.

# హైకోర్టు అడ్వకెట్ అసోసియేషన్ ట్రెజరర్ గా పాపయ్య ఎన్నిక



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి,మార్చి29, మనవార్త.**

తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ కోశాధికారిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పాపయ్య పెద్దాకుల గెలుపొందారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది పెద్దాకుల పాపయ్య ఉన్నత పదవి పొందడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,సొంత ఊరికి, మండలానికి గుర్తింపు తెచ్చినందుకు గాను పలువురు అభినందిస్తున్నారు. ఇంకా ఉన్నత పదవులను మరెన్నో సాధించాలని కోరుకుంటున్నారు.

# సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా



**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సిపిఎం పోరుబాటలో భాగంగా శనివారం రోజు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పర్యటనలు చేసి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికై మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కమిషనర్ జి.రామలింగం కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని వార్డులలో రోడ్లు , మోరీలు , వీధిలైట్లు సమస్యలు పేర్కొన్నాయని , ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుస్సేనాబాద్ ఇందిరమ్మ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసి సుమారు 4 సంవత్సరాలు గడుస్తున్న అది నిరుపయోగంగా ఉన్నదని దానిలో నీరు నింపి నల్లాల ద్వారా కాలనీ ప్రజలకు సరఫరా చేయాలన్నారు. అర్బన్ కాలనీలో అండర్ డ్రైనేజీలు పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని , రోడ్డు వేయాలని పాత వివేరా హోటల్ వెనుకాల ఉన్న కాలనీ పై భాగమునకు నీటి కోసం మ్యానువల్స్ ఫిట్టింగ్ ఏర్పాటు చేయాలని సింగన్న గూడెం , ఎల్బీనగర్ , రాం నగర్ , తారకరామా నగర్ లలో అండర్ డ్రైనేజీ , రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే పట్టణ హైదరాబాద్ చౌరస్తా దగ్గర ప్రజల సౌకర్యార్థం నిర్మించినటువంటి ఇంటిగ్రేట్ మార్కెట్ భవనం పనులు పూర్తి అయిన ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు..కనుక వెంటనే ప్రారంభించాలని అంబేద్కర్ భవనాన్ని కూడా ప్రారంభించాలని సింగన్నగూడెం దగ్గర శాంక్షన్ అయినటువంటి అండర్ పాస్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఇంటి టాక్సీలు , నల్ల బిల్లులు అపరాధ వడ్డీ రుసుములను మాఫీ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని ఈ సమస్యలు పరిష్కారం కాని ఎడల భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కల్లూరు నాగమణి , పట్టణ కమిటీ సభ్యుడు వల్దాసు అంజయ్య , దండు గిరి , పట్టణ నాయకులు మాయరాణి , ఎండి రియాజ్ , తాళ్లపల్లి హరీష్ , ఎండి జావిద్ , బి నరేష్ , తుర్పాటి లింగం , గౌటిమంగా , లక్ష్మీబాయి , బండారు నవనీత , బొమ్మలత తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదనం ఉట్టిపడేలా వాణి విద్యాలయంలో ముందస్తు ఉగాది వేడుకలు



**-పవిత్రమైన రంజాన్ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేలా కార్యక్రమం..**

**-వేములవాడ వాణి విద్యాలయం కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి...**

**వేములవాడ మార్చి 29 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

దేశంలోని హిందూ, ముస్లింల యొక్క పండుగల విశిష్టతలను విద్యార్థులకు తెలియజేసి ఒకరి మతాలను మరొకరు గౌరవించేలా పాఠశాలలో నిర్వహించే ముందస్తు రంజాన్, ఉగాది వేడుకలు ఎంతో దోహదపడతాయని వేములవాడ పట్టణంలోని వాని విద్యాలయం కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ముందస్తుగా అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా షడ్రుచుల సమ్మేళనంతో తయారుచేసిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం ముస్లిం విద్యార్థులచే హిందూ ముస్లిం విద్యార్థుల మధ్య సోదర భావాన్ని పెంపొందించేలా రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బత్తిని రాము పవిత్ర రంజాన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా హిందూ ముస్లింలు కలిసిమెలిసి ఉంటారని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆలై బలై తీసుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దం అనంతరెడ్డి, పిల్లి మహేష్, ప్రిన్సిపల్ బత్తిని రాము, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగాది పండుగ ప్రజలందరికీ సుఖసంతోషాలు పంచాలి



**-శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో తెలంగాణ మరింత గొప్పగా అభివృద్ధి చెందాలి...**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ, ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు...**

**-ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు...**

**వేములవాడ మార్చి 29 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**తెలుగు నూతన సంవత్సరం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ ప్రజలందరికీ సుఖ సంతోషాలు పంచాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆకాంక్షించారు. ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలందరికీ రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఉగాది ప్రజలంతా సంతోషంగా, ఆనందం గా జరుపుకునే పండుగని, కొత్త సంవత్సరం మన ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని పేర్కొన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల్లో శాంతి, శ్రేయస్సు, సామరస్యం, సంతోషాలను పంచుతుందని తెలిపారు. తెలుగు సంవత్సరం ప్రారంభమయ్యే ఈ ఉగాది మనందరికీ ఎంతో ప్రత్యేకమైనదని, ఈ వేడుకను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకో వాలని సూచించారు. కొత్త చిగురులు వేసే వసంత రుతువు మొదలయ్యేదీ ఈ పర్వదినం నుంచేనని తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది. రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చనున్నదని రాజేందర్ రావు చెప్పారు. సాగునీరు, తాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణ లో నిత్య వసంతం నెలకొన్న దని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా దాని అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచింద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రం మరింత గొప్పగా అభివృద్ధి సాధిస్తుందని రాజేందర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరోసారి ప్రజలందరికీ రాజేందర్ రావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉగాది పండగ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ



**కడ్తాల్.మార్చి29 మన వార్త ప్రతినిధి**

**- గూడూరు శ్రీనివాస్ రెడ్డి..**

కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నిర్ణయం మేరకు 80 శాతం మంది ప్రజలకు ఆహార భద్రత కోసం దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఉగాది పండగ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులదరికి తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యాన్ని రేషన్ షాపుల్లో పంపిణీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నార్థమవుతోంది. గడిచిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చామని, ఈ ఉగాది పండుగ రోజున సూర్యాపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారుని అన్నారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా సన్నం బియ్యం ఇస్తుమన్నారు. రాష్ట్రంలో 86% మందికి ఒకరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ రేషన్ కార్డు షాపులలో మరిన్ని నిత్యవసర సరుకులు అందిస్తామన్నారు. పేద ప్రజలందరు కడుపునిండా తినాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. పేద కుటుంబాలకు పోషకాహార భద్రత అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వంలోని దొడ్డు బియ్యం పంపిణీలో చాలా అవకతవలు జరిగాయని, కావున దళారుల పలు కాకుండా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. అధిక నాణ్యత కలిగిన సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజలకు మెరుగైన ఆహార పదార్థాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే నెలకు కార్డులు, లబ్ధిదారుల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ, సభ్యుల పేర్లు చేర్చడం, అనర్హుల పేర్లు తొలగించడం నిరంతర ప్రక్రియని, ఎవరూ అధైర్యపడవద్దని అర్హులందరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. పాత రేషన్కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు మీ-సేవ కేంద్రాల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నప్పటికి ఇంకా తమ లాగిన్లోకి రాలేదని, ఈ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే నూతన సభ్యుల పేర్లను చేర్చుతామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మలే మల్లేష్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మండల అధ్యక్షులు బోస్ రవి, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, డైరక్టర్ చందు గంజి, మహేష్, కుమార్, నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొదటిసారి కాంగ్రెస్ పార్టీ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ



**తలకొండపల్లి.మార్చి 29 మనవార్త ప్రతినిధి**

**-తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి...**

తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేపు ఉగాది పర్వదినం సందర్భంగా రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణి చేయడానికి ఏర్పాట్లు చేయడంసంతోషకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక సంస్కరణలు చేపడుతోందని గుర్తుచేశారు. రేషన్ షాపుల ద్వారా సర్కార్.. సన్నబియ్యం ఇవ్వడం.. దేశంలోనే మొదటి సారి అవుతుందనన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన సాగిస్తున్నారని,ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. ఇక ఉగాది పర్వదినం రోజు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణి చేపట్టడం అభినందించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా3 కోట్ల10 లక్షల లబ్ధిదారులకు సన్న బియ్యం రేషన్ షాప్స్ ద్వారా అందనున్నాయి. రేపు హుజుర్ నగర్ నియోజక వర్గంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంబించబోవడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమం సన్న వడ్లు పండించే రైతులకు కూడా పరోక్షంగాలాభంచేకూరుతుందని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం చేపడ్తున్నందుకు రాష్ట్ర సర్కార్కు, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.